క్లుప్తంగా

గ్రామాల అభివృద్ధికి సీఎం కేసీఆర్ కృషి



సీసీరోడ్డు నిర్మాణ పనులు ప్రారంభిస్తున్న జెడ్పీటీసీ దామోదర్‌రెడ్డి

నూతనకల్‌ : గ్రామాల అభివృద్ధికి సీఎం కేసీఆర్‌ ప్రత్యేక కృషి చేస్తున్నట్లు జెడ్పీటీసీ కందాల దామోదర్‌రెడ్డి అన్నారు. మంగళవారం మండల పరిధిలోని చిల్పకుంట్లలో జిల్లా పరిషత్‌ 15వ ఆర్థిక సంఘం రూ.5లక్షల నిధులతో హరిజన కాలనీలో చేపట్టిన సీసీరోడ్డు నిర్మాణ పనులను ఆయన ప్రారంభించి మాట్లాడారు. కార్యక్రమంలో మార్కెట్‌ కమిటీ మాజీ డైరెక్టర్‌ బిక్కి బుచ్చయ్యగౌడ్‌, ఎస్సీ సెల్‌ మండల అధ్యక్షుడు బత్తుల విజయ్‌కుమార్‌, పులుసు లింగమల్లయ్య, బాణాల సత్యనారాయణరెడ్డి, బత్తుల సురేష్‌, తదితరులు పాల్గొన్నారు.

‘రేషన్‌కార్డు’ నిబంధనను తొలగించాలి

తిరుమలగిరి (తుంగతుర్తి) : గృహలక్ష్మి పథకంలో నిర్ణయించిన అర్హత పత్రాల్లో రేషన్‌కార్డు తప్పనిసరి కావాలని విధించిన నిబంధనను తొలగించాలని కాంగ్రెస్‌ పార్టీ మండల శాఖ అధ్యక్షుడు వై.నరేష్‌ కోరారు. మంగళవారం మండల కేంద్రంలో ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. తెలంగాణ ప్రభుత్వం ఏర్పడిన తరువాత నూతన రేషన్‌కార్డులు ఇచ్చిన దాఖలాలు లేవని, రేషన్‌కార్డు లేదనే సాకుతో అర్హులను తగ్గించాలని ప్రభుత్వం కుట్రలు చేస్తుందని ఆరోపించారు.

పరిశుభ్రత పాటించాలి



కోదూరు యూపీఎస్‌లో వైద్యపరీక్షలు చేస్తున్న డాక్టర్‌ హర్షద్‌

అర్వపల్లి : విద్యార్థులు పరిశుభ్రత పాటించి ఆరోగ్యంగా ఉండాలని మండల వైద్యాధికారి డాక్టర్‌ మహ్మద్‌ హర్షద్‌ కోరారు. మంగళవారం మండలంలోని కోదూరు ప్రాథమికోన్నత పాఠశాలలో విద్యార్థులకు వైద్య పరీక్షలు నిర్వహించి మందులు పంపిణీ చేశారు. అలాగే కళ్ల కలక మందు పిల్లలకు వేశారు. కార్యక్రమంలో హెచ్‌ఎం రాచకొండ ప్రభాకర్‌, ల్యాబ్‌ టెక్నీషియన్‌ కస్తూరాజు లక్ష్మీనారాయణ, ఉపాధ్యాయులు సాయిలు, రాము, ఏఎన్‌ఎం అనంతుల సరస్వతి, ఆశాకార్యకర్తలు, వైద్యసిబ్బంది ఉన్నారు.

సభ్యత్వం నమోదు



సభ్యత్వం అందజేస్తున్న నాయకులు

సూర్యాపేట టౌన్‌ : సూర్యాపేట జిల్లా కేంద్రంలోని ట్రెజరీ కార్యాలయంలో టీఎస్‌సీపీఎస్‌ఈయూ సభ్యత్వాన్ని మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా సంఘం జిల్లా అధ్యక్షుడు లక్కపాక ప్రవీణ్‌ కుమార్‌ మాట్లాడుతూ.. ఈనెల 12న హైదరాబాద్‌లో జరిగే ధర్నాకు సీపీఎస్‌ ఉద్యోగులు అధిక సంఖ్యలో పాల్గొనాలని కోరారు. కార్యక్రమంలో ఉద్యోగులు బాలు, మేడి శీను, లక్ష్మీనారాయణ, వరుణ్‌, రాజు, శ్వేత, రాధిక, సిద్దికా పాల్గొన్నారు.

కలెక్టరేట్‌ ముట్టడిని విజయవంతం చేయాలి

పెన్‌పహాడ్‌ : కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కార్మిక చట్టాలను కాలరాస్తున్నారని సీఐటీయూ జిల్లా కమిటీ సభ్యుడు రణపంగ కృష్ణ అన్నారు. మంగళవారం మండల కేంద్రంలో నిర్వహించిన గ్రామీణ హమాలీ కార్మికుల సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. సీఐటీయూ, వివిధ కార్మిక సంఘాల ఆధ్వర్యంలో నేడు నిర్వహించే కలెక్టరేట్‌ కార్యాలయ ముట్టడిని విజయవంతం చేయాలని ఆయన కోరారు. కార్యక్రమంలో ఒగ్గు శ్రీను, బీంపంగి వెంకన్న, కోట సైదులు, ఒగ్గు ఎల్లయ్య, వెంకన్న, ఆనంద్‌, కనకయ్య తదితరులు పాల్గొన్నారు.

పాఠశాలల్లో గ్రంథాలయాలకు పుస్తకాల అందజేత

సూర్యాపేటటౌన్‌ : జిల్లాలోని గ్రామీణ ప్రాంతాల్లో ఉన్న 40 ప్రభుత్వ ప్రాథమిక, ప్రాథమికోన్నత పాఠశాలల్లో గ్రంథాలయాల ఏర్పాటుకు అస్థిత్వం ఆర్గనైజేషన్‌, హైదరాబాద్‌ అక్షర ఫౌండేషన్‌ సూర్యాపేట వారి సంయుక్త ఆధ్వర్యంలో ఉచితంగా పుస్తకాలు అందజేస్తున్నట్లు అక్షర ఫౌండేషన్‌ చైర్మన్‌ యాస రాంకుమార్‌ రెడ్డి, అస్థిత్వం ఆర్గనైజేషన్‌ అధ్యక్షులు చింతలూరి మంజులగౌర్‌ తెలిపారు. మంగళవారం అక్షర ఫౌండేషన్‌ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో వారు మాట్లాడారు. బోధన–అభ్యసన ప్రక్రియలో చదవడం అనేది ముఖ్యమైన నైపుణ్యం అని అన్నారు. ఏ పుస్తకాలు అందుబాటులో లేని విద్యార్థులను చేరుకోవడమే లక్ష్యంగా చేసుకుని, విద్యార్థుల లో పఠనంపై ఆసక్తి పెంపొందింపజేయడమే ప్రధాన ఉద్దేశమన్నారు. ఈ అవకాశాన్ని విద్యార్థులందరూ సద్వినియోగం చేసుకోవాలని కోరారు. సమావేశంలో ఉప్పు నాగయ్య, పాల్వాయి వెంకన్న, బత్తుల దామోదర్‌రెడ్డి, బత్తుల ఉపేందర్‌, చోల్లేటి ఉపేంద్రాచారి, తుంగతుర్తి జనార్దనాచారి, కాళిదాసు, తిరుమలరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ప్రమాదకరంగా మూలమలుపులు

- కానరాని సూచిక బోర్డులు
- ప్రమాదాల బారిన పడుతున్న వాహనదారులు
- పట్టించుకోని అధికారులు



ప్రమాదకరంగా ఉన్న పిల్లలజెగ్గుతండా నుంచి అక్కలదేవిగూడెం గ్రామానికి వెళ్లే రహదారి



కంపచెట్లతో మూసుకుపోయిన సూర్యాతండా నుంచి వట్టిఖమ్మంపహాడ్‌ వెళ్లే రహదారి

చివ్వెంల(సూర్యాపేట) : మండలంలోని పలు గ్రామాలకు వెళ్లే రహదారులు మూల మలుపులతో ప్రమాదకరంగా ఉన్నాయి. కనీసం సూచిక బోర్డులు లేకపోవడంతో ఆయా ప్రాంతాలలో తరుచూ ప్రమాదాలు చోటు చేసుకుంటున్నాయి. ఈ ప్రమాదకర రోడ్లపై ప్రయాణించాలంటే ప్రజలు ప్రాణాలను అరచేతిలో పెట్టుకోవాల్సిన దుస్థితి నెలకొంది. ఈ రోడ్డు మార్గాలలో ప్రయాణించే వాహనదారులు మూలమలుపు ఉండడంతో వాహనాలు దగ్గరి వచ్చే వరకు కానరాక ప్రమాదాలు జరుగుతున్నాయి.మండలంలోని వాల్యతండా వట్టిఖమ్మంపహాడ్‌ మధ్య రెండు మూలమలుపులు, మున్యానాయక్‌తండా, బీబీగూడెం గ్రామాల మధ్య రెండు మలుపులు, తిమ్మాపురం, బి.చందుపట్ల గ్రామాల మధ్య మూడు మలుపులు, మోదిన్‌పురం, ఖాసీంపేట గ్రామాల మధ్య, లక్ష్మణ్‌నాయక్‌తండా, పులితండాల మధ్య, బి.చందుపట్ల, భీమ్లాతండా మధ్య, మొగ్గయ్యగూడెం, చందుపట్ల మధ్య, పిల్లలజెగ్గుతండా, జయరాం గుడితండా మధ్య, పాశ్యాతండా, పోలిమేర సూర్యాతండా వేళ్లే దారులు ప్రమాదకరంగా మారాయి.

మలుపులకు తోడు.. రోడ్డును అల్లుకున్న కంపచెట్లు..

ప్రమాకరంగా ఉన్న మూలమలుపులకు తోడు రోడ్డు పక్కన ఉన్న ముళ్లపోదలతో రోడ్డు కన్పించడం లేదు. గ్రామాల్లో సింగిల్‌ రోడ్డు ఉండటం వల్ల వాహనాలు వచ్చినప్పుడు ఆదుపు కాక కిందకు దూసుకువెళ్తూ ప్రమాదాలు జరుగుతున్నాయని వాహనదారులు, ప్రయాణికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. మూలమలుపుల వద్ద పంచాయతీరాజ్‌, ఆర్‌అండ్‌బీ శాఖల ఆధ్వర్యంలో సూచిక బోర్డులు ఏర్పాటు చేయాల్సి ఉన్నప్పటికీ అధికారుల నిర్లక్ష్యంతో ప్రజల ప్రాణాలకు రక్షణ కరువైందని, ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి రోడ్డు వెంట సూచిక బోర్డులు ఏర్పాటు చేసి, కంపచెట్లను తొలగించాలని ఆయా గ్రామాల ప్రజలు కోరుతున్నారు.

సూచిక బోర్డులు ఏర్పాటు చేయాలి

మండలంలోని వివిధ గ్రామాలకు వెళ్లే రోడ్లలో మూలమలుపులు ప్రమాదకరంగా ఉన్నాయి. వాటి వల్ల ప్రాణాలను అరచేతిలో పెట్టుకుని ప్రయాణించాల్సి వస్తుంది. ప్రమాదకరంగా ఉన్న మలుపులను సరిచేయాలని, అప్పటి వరకు సూచిక బోర్డులు ఏర్పాటు చేయాలి.

– చెరుకుపల్లి కిరణ్‌కుమార్‌, వట్టిఖమ్మంపహాడ్‌

ప్రమాదాల నివారణకు చర్యలు చేపడతాం

మండలంలోని వివిధ గ్రామాల్లోని బీటీ రోడ్లలో ఉన్న మూల మలుపుల వద్ద ప్రమాదాల నివారణకు చర్యలు చేపడతాం. ఆ మలుపుల వద్ద సూచిక బోర్డులు ఏర్పాటు చేస్తాం, అదేవిధంగా ప్రమాదాల నివారణకు రోడ్ల వెంట ఉన్న కంపచెట్లను తొలగించేందుకు తగిన చర్యలు చేపడతాం.

– ధరావతు లింగానాయక్‌, పీఆర్‌ ఏఈ, చివ్వెంల

కబడ్డీ క్రీడాకారుడికి మంత్రి సన్మానం



శ్రీనివాస్‌రెడ్డిని సన్మానిస్తున్న మంత్రి జగదీశ్‌రెడ్డి

ఆత్మకూర్‌ (ఎస్‌) : మండల కేంద్రానికి చెందిన సీనియర్‌ కబడ్డీ క్రీడాకారుడు సోమిరెడ్డి శ్రీనివాస్‌రెడ్డిని రాష్ట్ర విద్యుత్‌ శాఖ మంత్రి గుంటకండ్ల జగదీశ్‌రెడ్డి మంగళవారం ఘనంగా సన్మానించారు. సోమవారం రాత్రి సూర్యాపేటలో జరిగిన నియోజకవర్గ జగదీషన్న కప్‌ బహుమతి ప్రధానోత్సవంలో కబడ్డీ క్రీడలో సీనియర్‌ ఆటగాడిగా చాలాకాలం రాణించడం, ఇటీవల జరిగిన జగదీషన్న క్రీడలు విజయవంతం కావడంలో శ్రీనివాస్‌రెడ్డి కృషిని గుర్తించి సన్మానించారు. శ్రీనివాస్‌రెడ్డిని సన్మానించడం పట్ల మండల కబడ్డీ క్రీడాకారులు, క్రీడా అభిమానులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. కార్యక్రమంలో జెడ్పీ వైస్‌ చైర్మన్‌ గోపగాని వెంకటనారాయణగౌడ్‌, బీఆర్‌ఎస్‌ మండల అధ్యక్షుడు తూడి నర్సింహరావు, నాయకులు మర్ల చంద్రారెడ్డి, బ్రహ్మం, జానయ్య ఉన్నారు.

తల్లిపాలు బిడ్డకు అమృతంతో సమానం

నాగారం : తల్లిపాలు బిడ్డకు అమృతంతో సమానమని ఐసీడీఎస్‌ సూపర్‌వైజర్‌ అనురాధ అన్నారు. మంగళవారం మండల పరిధిలోని నాగారంబంగ్లా గ్రామంలో ప్రపంచ తల్లిపాల వారోత్సవాల్లో భాగంగా తల్లిపాల ప్రాముఖ్యతపై అవగాహన కల్పించి, ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. పుట్టిన పిల్లలకు వెంటనే ముర్రుపాలు తాగించాలని, ముర్రుపాలలో వ్యాధి నిరోధక శక్తి అధికంగా ఉంటుందన్నారు. అంగన్‌వాడీ కేంద్రాల్లో అందించే పౌష్టికాహారాన్ని గర్భిణులు, బాలింతలు సద్వినియోగం చేసుకోవాలన్నారు. కార్యక్రమంలో అంగన్‌వాడీ టీచర్లు , ఆయాలు పాల్గొన్నారు.

ఉపాధ్యాయులకు ముగిసిన శిక్షణ

అర్వపల్లి : చదువుల్లో వెనకబడిన విద్యార్థుల్లో అభ్యసనా సామర్థ్యాలను మెరుగుపర్చడం కోసం మండలంలోని ప్రాథమిక, ప్రాథమికోన్నత పాఠశాలల ఉపాధ్యాయులకు అర్వపల్లి జెడ్పీహెచ్‌ఎస్‌లో మూడు విడతలుగా నిర్వహించిన తొలిమెట్టు శిక్షణ కార్యక్రమం మంగళవారంతో ముగిసింది. ఈ కార్యక్రమంలో ఎంఈఓ బి.బాలునాయక్‌ పాల్గొని మాట్లాడారు. ఈ శిక్షణతో ఉపాధ్యాయులు బోధన నైపుణ్యాన్ని పెంపొందించుకొని విద్యార్థుల్లో అభ్యసనా సామర్థ్యాలను పెంచాలని సూచించారు. కార్యక్రమంలో మండల నోడల్‌ అధికారులు జెల్లా ప్రసాద్‌, వి.ప్రభాకర్‌, కె.తబిత, డి.చాంప్లా, నారాయణ, వెంకన్న, ఆర్పీలు వై.శ్రీధర్‌రెడ్డి, వైపీరావు, బి.వెంకటమల్లు, ఎం.శ్రీధర్‌రెడ్డి పాల్గొన్నారు.

ఎమ్మెల్యే సమక్షంలో బీఆర్‌ఎస్‌లో చేరిక



బీఆర్‌ఎస్‌లో చేరిన నాయకులతో ఎమ్మెల్యే గాదరి కిశోర్‌కుమార్‌

అర్వపల్లి : జాజిరెడ్డిగూడెం మండలంలోని పర్సాయపల్లి వార్డు సభ్యుడు పుప్పాల ప్రభాకర్‌, కాంగ్రెస్‌ పార్టీ ఎస్సీసెల్‌ మండల మాజీ అధ్యక్షుడు పంది యాదగిరితో పాటు పలువురు నాయకులు మంగళవారం హైదరాబాద్‌లో ఎమ్మెల్యే గాదరి కిశోర్‌కుమార్‌ సమక్షంలో బీఆర్‌ఎస్‌లో చేరారు. ఈ సందర్భంగా వారికి ఎమ్మెల్యే కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. కార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షుడు గుండగాని సోమేష్‌గౌడ్‌, సర్పంచ్‌ పుప్పాల శేఖర్‌, దేవస్థాన డైరెక్టర్‌ తోట నర్సయ్య, పంది అనుదీప్‌, గ్రామ నాయకులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యేను కలిసిన గ్రామస్తులు

మద్దిరాల : మండల పరిధిలోని చిన్ననెమిల ఆవాస గుట్టకాడితండాను నూతన గ్రామపంచాయతీగా ప్రకటించడం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ తండవాసులు హైదరాబాద్‌లోని ఎమ్మెల్యే గాదరి కిశోర్‌కుమార్‌ను ఆయన నివాసంలో మంగళవారం మర్యాదపూర్వకంగా కలిసి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం పుష్పగుచ్ఛం అందజేసి శాలువాతో ఘనంగా సన్మానించారు. కలిసిన వారిలో సర్పంచ్‌ల ఫోరం మండల అధ్యక్షుడు కుందూరు విష్ణువర్ధన్‌రెడ్డి, రావుల వెంకన్న, సురారపు రాజు, సాహెభూషణ్‌, శిరంశెట్టి వెంకన్న, తిరుమలరావు, రావుల సైదులు, బానోతు లింగానాయక్‌, వీరు, వెంకన్న, కిషన్‌, నాగునాయక్‌, వెంకన్న, సైదులు, నాయకులు తదితరులు ఉన్నారు.

కొనసాగుతున్న గ్రామపంచాయతీ కార్మికుల నిరసన



అర్వపల్లి : ఎంపీడీఓ కార్యాలయం ఎదుట నిరసన తెలుపుతున్న పంచాయతీ కార్మికులు



తిరుమలగిరి (తుంగతుర్తి) : సమ్మె చేస్తున్న గ్రామపంచాయతీ కార్మికులు



నూతనకల్‌ : సమ్మె చేస్తున్న కార్మికులు

అర్వపల్లి : తమ ఉద్యోగాలను క్రమబద్ధీకరించాలని గ్రామపంచాయతీ కార్మికులు మండలంలోని ఎంపీడీఓ కార్యాలయం ఎదుట చేపట్టిన నిరవధిక సమ్మె మంగళవారం 34వ రోజుకు చేరింది. ఇప్పటికైనా ప్రభుత్వం తమ సమస్యలను పరిష్కరించాలని కార్మికులు విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో కార్మికుల సంఘం మండల అధ్యక్ష, ఉపాధ్యక్షులు జీడి కృష్ణ, కన్నెబోయిన శ్రీశైలం, గుగులోతు నాగులునాయక్‌, చెరుకు శంకర్‌, యాకూబ్‌, ప్రవీణ్‌, బాషమియా, యుగేందర్‌ తదితరులు పాల్గొన్నారు.

తిరుమలగిరి (తుంగతుర్తి) : తమ సమస్యలు పరిష్కరించాలని కోరుతూ గ్రామపంచాయతీ కార్మికులు చేస్తున్న సమ్మె మంగళవారం 34వ రోజుకు చేరింది. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వం తమ న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలని కోరారు. కార్యక్రమంలో పంచాయతీ కార్మికులు బక్కయ్య, రాజు, వెంకటయ్య, వెంకన్న, యాకయ్య తదితరులు పాల్గొన్నారు.

ఉద్యోగ భద్రత కల్పించాలి

నూతనకల్‌ : గ్రామపంచాయతీ కార్మికులకు ఉద్యోగ భద్రత కల్పించాలని కారోబార్ల సంఘం జిల్లా నాయకుడు నకిరేకంటి శంభయ్య ప్రభుత్వాన్ని కోరారు. మంగళవారం మండలంలోని ఎంపీడీఓ కార్యాలయ ఆవరణలో కార్మికులు చేపట్టిన సమ్మె 34వ రోజుకు చేరింది. ఈ సమ్మెలో ఆయన పాల్గొని మాట్లాడారు. కనీస వేతన చట్టం ప్రకారం కార్మికులు రూ.19,500 వేతనం చెల్లించాలని, పీఆర్సీ అమలు చేయాలని ఆయన కోరారు. కార్యక్రమంలో వివిధ గ్రామాలకు చెందిన కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

మద్యం అమ్మకాల్లో తెలంగాణ నంబర్‌వన్‌



యూత్‌ డిక్లరేషన్‌ వివరిస్తున్న పటేల్‌ రమేష్‌రెడ్డి

భానుపురి (సూర్యాపేట) : తెలంగాణ రాష్ట్రం మద్యం అమ్మకాల్లో దేశంలోనే నంబర్‌వన్‌గా నిలిచిందని, ముఖ్యమంత్రి ప్రకటించిన విధంగా ఏ ఇతర రంగంలోనూ ముందంజలో లేదని టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పటేల్‌ రమేష్‌రెడ్డి అన్నారు. మంగళవారం పట్టణంలోని 42వ వార్డులో కాంగ్రెస్‌ పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించిన గడపగడపకు యూత్‌ డిక్లరేషన్‌ కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. అసెంబ్లీలో సీఎం కేసీఆర్‌, మంత్రి కేటీఆర్‌ గంటలకొద్ది ఉపన్యాసాలు ఇస్తూ దేశంలో ఎక్కడా లేని అభివృద్ధి చేశామని, లేని అభివృద్ధిని చూపుతున్నారని విమర్శించారు. వాస్తవంగా క్షేత్రస్థాయిలో ప్రజలకు రేషన్‌కార్డులు అందడం లేదని, ప్రజా సమస్యలు పరిష్కారం, మౌలిక వసతులు కల్పించడంలో ప్రభుత్వం పూర్తిగా విఫలమైందన్నారు. కానీ మద్యం అమ్మకం విషయంలో మాత్రం దేశానికి ఆదర్శంగా నిలిచిందన్నారు. నియోజకవర్గంలో వేల కోట్లతో చేస్తున్న అభివృద్ధి ఫలాలు ప్రజలకు అందడం లేదని, పాలకుల జేబులు నిండుతున్నాయని ఎద్దేవా చేశారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు షఫీఉల్లా, గట్టు శ్రీనివాస్‌, షేక్‌ ఫరూక్‌, పెద్దిరెడ్డి రాజా, శనగాని రాంబాబు, స్వామినాయుడు, బచ్చుపల్లి నాగేశ్వర్‌రావు, నామా ప్రవీణ్‌, నేరేళ్ల మధు, వల్దాసు దేవేందర్‌, సూరయ్య, దేవయ్య తదితరులు పాల్గొన్నారు.

పెండింగ్‌ స్కాలర్‌షిప్‌లు విడుదల చేయాలి



కలెక్టరేట్‌ ఎదుట ఆందోళన చేస్తున్న విద్యార్థి సంఘాల నాయకులు

దురాజ్‌పల్లి (సూర్యాపేట) : రాష్ట్ర వ్యాప్తంగా పెండింగ్‌లో ఉన్న రూ.5300కోట్ల ఫీజు రీయింబర్స్‌మెంట్‌, స్కాలర్‌షిప్‌లను వెంటనే విడుదల చేయాలని రాష్ట్రీయ విద్యార్థి సేన పరిషత్‌ రాష్ట్ర అధ్యక్షుడు బంటు సందీప్‌ కోరారు. మంగళవారం ఆర్‌వీఎస్‌ ఆధ్వర్యంలో స్థానిక కలెక్టరేట్‌ ఎదుట నిర్వహించిన ధర్నాలో ఆయన పాల్గొని మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వం విద్యా వ్యవస్థను భ్రష్టు పట్టిస్తుందని, ప్రభుత్వం విద్యార్థులకు స్కాలర్‌షిప్‌, ఫీజు రీయింబర్స్‌మెంట్‌ ఇవ్వకపోవడంతో ప్రైవేట్‌ విద్యా సంస్థలు సర్టిఫికెట్స్‌ ఇవ్వడం లేదన్నారు. పేద, నిరుపేద, మధ్య తరగతి విద్యార్థులు వేల రూపాయల ఫీజులు చెల్లించలేని స్థితిలో ఉన్నారని, తక్షణమే రాష్ట్ర ప్రభుత్వం పెండింగ్‌ల్లో ఉన్న ఫీజు రీయింబర్స్‌మెంట్‌ బకాయిలను విడుదల చేయాలని కోరారు. కార్యక్రమంలో సంఘం జిల్లా అధ్యక్షుడు చామకూరి మహేందర్‌, జిల్లా వర్కింగ్‌ కమిటీ ప్రెసిడెంట్‌ లావూరి వాసు, జిల్లా ఉపాధ్యక్షుడు ధరావత్‌ తరుణ్‌, జిల్లా ప్రధాన కార్యదర్శి దినేష్‌, పట్టణ అధ్యక్షుడు సీలోజు గౌతమ్‌, తదితరులు పాల్గొన్నారు.

కార్మిక చట్టాలను నిర్వీర్యం చేస్తున్న కేంద్రం

తుంగతుర్తి : కేంద్ర ప్రభుత్వం కార్మిక చట్టాలను నిర్వీర్యం చేస్తుందని, ప్రభుత్వ రంగాన్ని విస్మరిస్తూ ప్రైవేట్‌ కార్పొరేట్‌ రంగాలకు పెద్దపీట వేస్తున్నాయని ఏఐటీయూసీ జిల్లా ఆర్గనైజింగ్‌ సెక్రటరీ గుగులోతు రాజారాం నాయక్‌ అన్నారు. మంగళవారం మండల కేంద్రంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. కేంద్రం కార్మిక వ్యతిరేక విధానాలను నిరసిస్తూ నేడే(బుధవారం) సూర్యాపేటలోని కలెక్టర్‌ కార్యాలయం ఎదుట నిర్వహించే మహాధర్నాను విజయవంతం చేయాలని ఆయన కోరారు. ఆయన వెంట నాయకులు కోట రామస్వామి, మల్లెపాక వెంకన్న, ఇరుగు వెంకన్న, ఎర్ర రమేష్‌, లక్ష్మయ్య, బాలకృష్ణ, హరికృష్ణ, కత్తుల వెంకన్న, ముత్తయ్య, పున్నయ్య ఉన్నారు.

జిల్లా కేంద్రంలో ఇండస్ట్రియల్‌ పార్క్‌ ఏర్పాటు చేయాలి



కలెక్టర్‌కు వినతిపత్రం అందిస్తున్న నాయకులు

దురాజ్‌పల్లి (సూర్యాపేట) : జిల్లా కేంద్రంలో అన్ని సౌకర్యాలతో కూడిన ఇండస్ట్రియల్‌ పార్కును ఏర్పాటు చేయాలని ఇంజనీరింగ్‌ ఓనర్స్‌ అసోసియేషన్‌ పట్టణ అధ్యక్షుడు చీదేటి సత్తిరెడ్డి కోరారు. మంగళవారం స్థానిక కలెక్టరేట్‌లో కలెక్టర్‌ ఎస్‌.వెంకట్రావుకు ఇంజనీరింగ్‌ ఓనర్స్‌ అసోసియేషన్‌ ఆధ్వర్యంలో వినతిపత్రం అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడారు. శరవేగంగా అభివృద్ధి చెందుతున్న జిల్లా కేంద్రంలో తమకు అనుగుణంగా ఇండస్ట్రియల్‌ పార్కును ఏర్పాటు చేయాలని కోరారు. ఈ విషయమై గతంలో మంత్రి గుంటకండ్ల జగదీష్‌రెడ్డి, జిల్లా పరిశ్రమల శాఖ మేనేజర్లను కలసి విన్నవించగా వారు సానుకూలంగా స్పందించినట్లు తెలిపారు. ఇండస్ట్రియల్‌ పార్కు ఏర్పాటుతో పరిశ్రమల రంగం మరింత అభివృద్ధి చెంది ఎంతో మందికి ఉపాధి లభిస్తుందన్నారు. ప్రజాప్రతినిధులు, అధికారులు ప్రత్యేక దృష్టి సారించి ఇండస్ట్రియల్‌ పార్కును ఏర్పాటు చేయాలని విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో ఇంజనీరింగ్‌ ఓనర్స్‌ అసోసియేషన్‌ ప్రధాన కార్యదర్శి మాద శాంతయ్య, కోశాధికారి నాగేశ్వరచారి, వెంకటరాములు, మల్లాచారి, శేఖర్‌, సూరి, సత్యనారాయణ, రమణాచారి, ఫజల్‌ రెహమాన్‌, శ్రీను, పుల్లయ్య తదితరులు ఉన్నారు.

గద్దర్‌ మృతి ప్రజా ఉద్యమాలకు తీరని లోటు



గద్దర్‌ చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న నాయకులు

దురాజ్‌పల్లి (సూర్యాపేట) : ప్రజా గాయకుడు, ప్రజా యుద్ధనౌక గద్దర్‌ అకాల మృతి ప్రజా ఉద్యమాలకు తీరని లోటని సీపీఐ పట్టణ కార్యదర్శి బూర వెంకటేశ్వర్లు అన్నారు. మంగళవారం జిల్లా కేంద్రంలోని ధర్మ భిక్షం భవన్‌లో నిర్వహించిన ప్రజా సంఘాలు, సీపీఐ ముఖ్య కార్యకర్తల సమావేశంలో పాల్గొని గద్దర్‌ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. తెలంగాణ ఉద్యమ సాధనలో కాలికి గజగట్టి ఆటపాట ద్వారా తెలంగాణ ప్రజల్లో ఉత్తేజాన్ని నింపుతూ దొరల పెత్తనాలకు, దోపిడీ దౌర్జన్యాలకు వ్యతిరేకంగా పోరాడాలని పిలుపునిస్తూ ఉద్యమాలను ముందుకు తీసుకెళ్లారని అన్నారు. సమావేశంలో పార్టీ రాష్ట్ర కౌన్సిల్‌ సభ్యురాలు అనంతుల మల్లేశ్వరి, గీతా పనివారాల సంఘం జిల్లా గౌరవ అధ్యక్షుడు బొమ్మగాని శ్రీనివాస్‌, పార్టీ చివ్వెంల మండల కార్యదర్శి ఖమ్మంపాటి రాము, నాయకులు చామల అశోక్‌, నిమ్మల ప్రభాకర్‌, రేగట్టె లింగయ్య, తొగిటి మురళి, ఎస్కే పాషా, తదితరులు పాల్గొన్నారు.

ఆర్థికసాయం అందజేత

నాగారం : మండల కేంద్రంలో ఒకే కుటుంబానికి చెందిన శీల రాములు, రామక్క, శ్రీను ఇటీవల కురిసిన వర్షాలకు ఇంటి గోడకూలి మృతి చెందారు. దీంతో బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు, నియోజకవర్గ ఇన్‌చార్జ్‌ కడియం రామచంద్రయ్య మంగళవారం మృతుల కుటుంబ సభ్యులను పరామర్శించి రూ.10వేల ఆర్థికసాయం అందజేశారు. ఆయన వెంట బీజేపీ మండల అధ్యక్షుడు మొల్కపురి చిరంజీవి, వెంకన్న, సుజాత, బాలకృష్ణ, బంగారు రాజు, మహేష్‌, రమేష్‌ ఉన్నారు.

మద్దిరాల : మండల పరిధిలోని గోరెంట్ల గ్రామానికి చెందిన ఆరాధ్య ఫౌండేషన్‌ సభ్యులు సైదులు, శ్రీశైలం సోదరి కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతుండడంతో ఆ ఫౌండేషన్‌ చైర్మన్‌ తాడోజు వాణి శ్రీకాంత్‌రాజ్‌ మంగళవారం రూ.10వేల ఆర్థిక సాయం అందజేశారు. కార్యక్రమంలో ఫౌండేషన్‌ మండల అధ్యక్షుడు తన్నీరు మహేష్‌, తునికి బద్రీ, కొండ మధు, ఫౌండేషన్‌ సభ్యులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

అర్వపల్లి : జాజిరెడ్డిగూడెం మండలంలోని పర్సాయపల్లిలో గత నెల 31న ట్రాక్టర్‌తో పొలం దున్నుతూ ప్రమాదవశాత్తు ట్రాక్టర్‌ కింద పడి మృతి చెందిన బొల్లంపల్లి వాసి ట్రాక్టర్‌ డ్రైవర్‌ పసుల రామలింగయ్యకు పర్సాయపల్లి ట్రాక్టర్‌ ఓనర్స్‌ యూనియన్‌ ఆధ్వర్యంలో మంగళవారం రూ. లక్ష ఆర్థికసాయం అందజేశారు. తమ దగ్గర పనిచేసే డ్రైవర్లకు ట్రాక్టర్‌ యజమానుల సంఘం పూర్తి అండగా ఉంటుందన్నారు. కార్యక్రమంలో గ్రామంలోని 26మంది ట్రాక్టర్‌ యజమానులు, డ్రైవర్లు తదితరులు పాల్గొన్నారు.

గృహలక్ష్మి పథకానికి దరఖాస్తు గడువు పొడిగించాలి



మాట్లాడుతున్న సీపీఐ (ప్రజాపంథా) నాయకులు

తుంగతుర్తి : రాష్ట్ర ప్రభుత్వం గృహలక్ష్మి పథకం దరఖాస్తు గడువు పొడిగించాలని సీపీఐ(ఎంఎల్‌) ప్రజాపంథా డివిజన్‌ కార్యదర్శి ఎర్ర అఖిల్‌కుమార్‌ కోరారు. మంగళవారం మండల కేంద్రంలో ఆయన విలేకరులతో మాట్లాడారు. గృహలక్ష్మి దరఖాస్తుల గడువు పొడిగించి, అర్హులైన నిరుపేదలందరికీ ఎలాంటి షరతులు లేకుండా ఇంటి నిర్మాణానికి రూ.3లక్షలు కాకుండా రూ.5లక్షలు ఇవ్వాలని డిమాండ్‌ చేశారు. దరఖాస్తుల గడువు కేవలం మూడు రోజులు మాత్రమ ఇచ్చి మరోసారి ప్రభుత్వం నిరుపేదలను మోసం చేస్తుందన్నారు. సమావేశంలో పార్టీ నాయకులు పేర్ల నాగయ్య, గొడ్డలి నర్సయ్య, చంద్రకళ, రేణుక, జయమ్మ, వీరబాబు, నిఖిల్‌, శ్రీకాంత్‌ తదితరులు పాల్గొన్నారు.

మహా ధర్నాను విజయవంతం చేయాలి



చివ్వెంల : పోస్టర్‌ ఆవిష్కరిస్తున్న నాయకులు

నూతనకల్‌ : ఉపాధ్యాయుల బదిలీలు, పదోన్నతులు, నియామకాలు చేపట్టాలని, 315 జీవో బాధితులకు న్యాయం చేయాలని కోరుతూ సెప్టెంబర్‌ 1న హైదరాబాద్‌లోని ధర్నా చౌక్‌ వద్ద నిర్వహించే మహాధర్నాను విజయవంతం చేయాలని ఉపాధ్యాయ సంఘాల పోరాట కమిటీ నాయకులు అన్నారు. మంగళవారం మండల కేంద్రంలో ధర్నాకు సంబంధించిన పోస్టర్లను వారు ఆవిష్కరించి అనంతరం మాట్లాడారు. ఈనెల 12న జిల్లా కేంద్రాలలో ర్యాలీలు, ధర్నాలు నిర్వహించనున్నట్లు తెలిపారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు విద్య, వైద్య వ్యతిరేక విధానాలను వదులుకోవాలని డిమాండ్‌ చేశారు. కార్యక్రమంలో నాయకులు రేపాక లింగయ్య, వీరన్న, ఆర్‌.శ్రీనివాస్‌, మహేందర్‌, అబ్రహం, రామాచారి, జ్యోతి, క్రాంతిప్రభ, శ్రీదేవి, వీరాంజనేయులు, మాధవి పాల్గొన్నారు.

చివ్వెంల(సూర్యాపేట) : సూర్యాపేట జిల్లా కేంద్రంలో ఆగస్టు 12న నిర్వహించే ఉపాధ్యాయ ధర్నాను విజయవంతం చేయాలని ఐక్య ఉపాధ్యాయ సంఘాల నాయకులు కోరారు. ఈ సందర్భంగా మండల కేంద్రంలోని ఎమ్మార్సీ కార్యాలయం ఎదుట ధర్నాకు సంబంధించిన పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఉపాధ్యాయుల సమస్యలపై నిర్వహించే ఈ మహాధర్నాకు ఉపాధ్యాయులు అధిక సంఖ్యలో హాజరు కావాలని కోరారు. కార్యక్రమంలో ఐక్య ఉపాధ్యాయ సంఘాల నాయకులు తూము శ్రీనివాస్‌, శ్రీనివాసాచారి, యాదయ్య, శ్రీనివాస్‌, కర్ణాకర్‌, కోటయ్య, సురేష్‌, నిర్మల, రాజ్యలక్ష్మి, మాధవి, జ్యోతి, భిక్షపతి, విజయ పాల్గొన్నారు.

దాతల సహకారం అభినందనీయం



విద్యార్థులకు స్టడీ మెటీరియల్‌, క్రీడాదుస్తులు అందజేస్తున్న ఎంపీపీ, జెడ్పీటీసీ

నూతనకల్‌ : పేద విద్యార్థుల విద్యాభివృద్ధి కోసం దాతలు సహాయ సహకారాలు అందించడం అభినందనీయమని ఎంపీపీ భూరెడ్డి కళావతి సంజీవరెడ్డి, జెడ్పీటీసీ కందాల దామోదర్‌రెడ్డి అన్నారు. మంగళవారం మండల కేంద్రంలోని జెడ్పీ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు పూర్వ విద్యార్థి యాస సత్యనారాయణరెడ్డి, యాస కౌసల్యాదేవి ఆర్థిక సహకారంతో యాస రాంరెడ్డి మెమోరియల్‌ ట్రస్ట్‌ ద్వారా రూ.60వేల విలువ గల స్టడీ మెటీరియల్స్‌, కుర్చీలు, క్రీడా దుస్తులను అందజేశారు. కార్యక్రమంలో పాఠశాల హెచ్‌ఎం దామెర శ్రీనివాస్‌, సర్పంచ్‌ తీగల కరుణశ్రీ గిరిధర్‌రెడ్డి, ఎంపీటీసీ పన్నాల రమా మల్లారెడ్డి, ఎస్‌ఎంసీ చైర్మన్‌ పిట్టల కళమ్మ, ఐజేయూ నేషనల్‌ వైస్‌ ప్రెసిడెంట్‌ సయ్యద్‌ ఇస్మాయిల్‌, ఎంఈఓ రాములునాయక్‌, కృష్ణవేణి ఫౌండేషన్‌ చైర్మన్‌ కృష్ణవేణి, ఉపాధ్యాయులు, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

ఆర్యవైశ్యులకు కార్పొరేషన్‌ ఏర్పాటు చేయాలి

భానుపురి (సూర్యాపేట) : ఆర్యవైశ్యులకు కార్పొరేషన్‌ ఏర్పాటు చేయాలని ఆ సంఘం ఉపాధ్యక్షుడు, కౌన్సిలర్‌ కక్కిరేణి శ్రీనివాస్‌గుప్తా కోరారు. మంగళవారం పట్టణంలోని శ్రీవాసవి కన్యకా పరమేశ్వరి దేవాలయంలో ఆర్యవైశ్య కార్పొరేషన్‌ సాధన సమితి ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కార్పొరేషన్‌ ఏర్పాటు చేయాలని డిమాండ్‌ చేస్తూ ఈనెల 14న జిల్లా కేంద్రంలోని శ్రీ వాసవి కన్యకాపరమేశ్వరి ఆలయం నుంచి బైక్‌ ర్యాలీ నిర్వహించనున్నట్లు, ఈ ర్యాలీలో ఆర్యవైశ్యులందరూ పాల్గొనాలని కోరారు. కార్యక్రమంలో ఆర్యవైశ్య నాయకులు కర్నాటి కిషన్‌, బొమ్మిడి లక్ష్మీనారాయణ, మంచాల రంగయ్య, కుక్కడపు శ్రీనివాస్‌, గుండా రమేష్‌, కక్కిరేణి వెంకటేశ్వర్లు, తదితరులు పాల్గొన్నారు.

● ఏఎన్‌ఎంల ఆందోళన



ప్రభుత్వం తమను రెగ్యులరైజ్‌ చేయాలని డిమాండ్‌ చేస్తూ సూర్యాపేట జిల్లా కేంద్రంలోని డీఎంహెచ్‌ఓ కార్యాలయం ఎదుట ఆందోళన చేస్తున్న ఈసీ ఏఎన్‌ఎంలు